06ATP27_06ATP27.qxd 13-10-2024 PM 10:20 Page 1



## ఉరవకొండ మండలంలో రూ.4.31 కోట్లతో రోడ్ల నిర్మాణం

**- మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్**

**ఉరవకొండ, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



విలేఖరులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ మండలంలోని 18 గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 4.31 కోట్ల రూపాయల వ్యయంతో 92 సీసీ, బీటీ రోడ్లను నిర్మించడం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్ తెలిపారు. ఉరవకొండ పంచాయతీలో 43 రోడ్లను 1.54 కోట్ల రూపాయలతో, చిన్నముష్టూరు పంచాయతీలో ఒక రోడ్డును 12 లక్షల రూపాయలతో, పెద్దముష్టూరు పంచాయతీలో ఒక రోడ్డును 6 లక్షల రూపాయలతో, ఇంద్రావతి పంచాయతీలో ఒక రోడ్డును 5 లక్షల రూపాయలతో, మోపిడి పంచాయతీలో 2 రోడ్లను 15 లక్షల రూపాయలతో నిర్మించడం జరుగుతుందన్నారు. నెరమెట్ల పంచాయతీలో 5 రోడ్లను 14 లక్షల రూపాయలతో, రాయంపల్లి పంచాయతీలో ఒక రోడ్డును 8 లక్షల రూపాయలతో, వ్యాసాపురం పంచాయతీలో 3 రోడ్లను 9.5 లక్షల రూపాయలతో, బూదగవి పంచాయతీలో 3 రోడ్లను 12 లక్షల రూపాయలతో, షేక్షానుపల్లి పంచాయతీలో 5 రోడ్లను 25 లక్షల రూపాయలతో, రాకెట్ల పంచాయతీలో 6 రోడ్లను 26.2 లక్షల రూపాయలతో, వెలిగొండ పంచాయతీలో 2 రోడ్లను 11.4 లక్షల రూపాయలతో నిర్మించడం జరుగుతుందన్నారు. లత్తవరం పంచాయతీలో ఒక రోడ్డును 10 లక్షల రూపాయలతో, లత్తవరం తండా పంచాయతీలో ఒక రోడ్డును 4 లక్షల రూపాయలతో, నింబగల్లు పంచాయతీలో ఒక రోడ్డును 16 లక్షల రూపాయలతో, రేణిమాకుపల్లి పంచాయతీలో 2 రోడ్లను 10 లక్షల రూపాయలతో, పెద్ద కౌకుంట్ల పంచాయతీలో 10 రోడ్లను 50 లక్షల రూపాయలతో, ఆమిద్యాల పంచాయతీలో 4 రోడ్లను 43 లక్షలతో నిర్మించడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని పంచాయతీల్లోనూ పల్లె పండుగ కార్యక్రమం జరుగుతుందని 14న సోమవారం బూదగవి, ఇంద్రావతి పంచాయతీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు జరుగుతాయని ఎంపీడీఓ వివరించారు.

## ఉరవకొండ నియోజకవర్గంలో రూ.14.76 కోట్లతో అభివృద్ధి పనులు

**- 'పల్లె పండుగ'లో 14 నుంచి 20 వరకు పనుల ప్రారంభోత్సవాలు**

**ఉరవకొండ, అక్టోబర్ 13 ప్రభాతవార్త**




ఉరవకొండ నియోజకవర్గంలోని 5 మండలాల పరిధిలోగల 86 పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 14,76,26,000 రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బీటీ రోడ్లు, తదితర 329 అభివృద్ధి పనులు ఈనెల 14వ తేదీ నుండి 20 వరకు జరిగే పల్లె పండుగ కార్యక్రమంలో ప్రారంభం కానున్నాయి. గ్రామాల్లో పండుగ వాతావరణంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, భూమిపూజలు చేయడానికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉరవకొండ మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా వివిధ గ్రామాల్లో 92 పనుల చేపట్టి 9.568 కిలోమీటర్లు పొడువైన సీసీ రోడ్లను 4,31,40,000 రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్నారు. బెలుగుప్ప మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా వివిధ గ్రామాల్లో 56 పనులు చేపట్టి 5.69 కిలోమీటర్లు పొడువైన సీసీ రోడ్లను 2.61,50,000 రూపాయల వ్య యంతో ఏర్పాటు చేయనున్నారు. కూడేరు మండలంలో 13 గ్రామ పంచాయతీలు ఉండగా వివిధ గ్రామాల్లో 49 పనులు చేపట్టి 4.57 కిలోమీటర్ల పొడువైన సీసీ రోడ్లను 2,06,66,000 రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్నారు. వజ్రకరూరు మండలంలో 19 గ్రామ పంచాయతీలు ఉండగా వివిధ గ్రామాల్లో 68 పనులు చేపట్టి 6.62 కిలోమీటర్ల పొడువైన సీసీ రోడ్లను 2,80,07,000 రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్నారు. విడపనకల్లు మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉండగా వివిధ గ్రామాల్లో 64 పనులు చేపట్టి 5.97 కిలోమీటర్ల పొడువైన సీసీ రోడ్లను 2,96,00,000 రూపాయల వ్యయంతో చేపట్టనున్నారు.

## ఘణంగా విజయదశమి వేడుకలు

**బత్తలపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**





బత్తలపల్లిలోని కొల్లాపురమ్మ దేవత,ఓంకారేశ్వరి దేవాలయంలోని అమ్మవారు

దేవి నవరా త్రులలో భాగం గా మండలంలో విజయదశమి వేడుకలు ఘణం గా నిర్వహించా రు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల లోని అమ్మవారి దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. నవరాత్రులలోని రోజులలో అమ్మవారిని వివిధ రూపాలలో వేదపండితులు అలకరించి ప్రత్యేకపూజల అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. మండలకేంద్రం లోని శ్రీలలితా త్రిపురసుందరి ఓంకారేశ్వరస్వామి ఆలయంలో, శ్రీలక్ష్మివెంక టేశ్వర దేవాలయాలలో స్వామి వారికి సుప్రభాత సేవలు నిర్వహిం,ఆరు. ర్మవరంరోడ్డులో ఫ్రెండ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినఅమ్మ వారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఆయా గ్రామాలలోని అమ్మవారి దేవాలయాలలో జంతుబలులు గావించారు. ఈ వేడుకలలో పలువురు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**దుర్గామాత నిమజ్జనోత్సవం:** మండలకేంద్రంలోని ధర్మవరం రోడ్డులో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి పదిరోజులుగా వేదపండితులు వివిధ రూపాలలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజున అమ్మవారిని వాహనంపై ఎక్కించ ప్రధాన వీదుల గుండా ఊరేగింపుగా తీసుకువచ్చారు. కేరళ వాయిద్యాలు, డప్పుల మోత, ఉరుముల శబ్ధాలు, బాణాసంచా మిరుమిట్ల మధ్య దుర్గామాత దేదీప్యమానంగా వెలుగొందగా భక్తులు రోడ్డు కిరువైపులా నిల్చుని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం చిత్రావతి నదిలో అమ్మవారిని నిమజ్జనం గావించారు. బత్తలపల్లి ఎస్ఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.



ధర్మవరం రోడ్డులోని దుర్గాదేవి

# ఘనంగా విజయదశమి పర్వదిన వేడుకలు

**- జమ్మివృక్షం వద్ద వేలాది మంది భక్తుల పూజలు - వైభవంగా పల్లకీ సేవలు, గ్రామోత్సవాలు**





విజయదశమి పర్వదినం రోజు జమ్మివృక్షంవద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు దృశ్యం, నీలకంఠేశ్వరస్వామి పల్లకీ ఉత్సవం దృశ్యం

**ఉరవకొండ, అక్టోబర్ 13 ప్రభాతవార్త**

విజయదశమి పర్వదిన వేడుకలు స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సర ఆశ్వీయుజ శుద్ద దశమి శనివారం ఉరవకొండప్రాంతంలో ఘనంగా జరిగాయి. వివిధ ఆలయాల్లో ఉదయం నుండి రాత్రి వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, భజనలు కొనసాగాయి. అనాధిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం శనివారం సాయంత్రం గుంతకల్లు రోడ్డులోని వ్యవసాయ భూమిలోగల జమ్మివృక్షాన్ని వేలాది మంది భక్తులు దర్శించుకొని అక్కడ దుర్గామాత అమ్మవారి చిత్రపటంవద్ద జమ్మిపత్రిని ఉంచి పూజలు నిర్వహించారు. స్థానిక కామన్నకట్ట ప్రాంతంలోగల కాత్యాయనీ సమేత నీలకంఠేశ్వరస్వామి, ఆంజినేయస్వామి, దుర్గాభవాని, జగదీశ్వరమ్మ, మారెమ్మ, బీరప్ప దేవుళ్ళు తదితర అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో కొలువుదీర్చి వైభవంగా గ్రామోత్సవాలు నిర్వహించి ఉత్సవమూర్తులను జమ్మివృక్షం వరకు తీసుకొచ్చి ప్రదీక్షిణలు గావించారు. ప్రజలు అనంతరం అనాధిగా వస్తున్న ఆచారం ప్రకారం జమ్మిపత్రాలను తీసుకొచ్చి పెద్దలకందించి వారి పాదాలకు నమస్కరించి ఆశీర్వచనాలు,కానుకలుపొందారు.కాగా విజయదశమి పర్వదినంరోజు మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారు విజయలక్ష్మిగా దర్శనమివ్వగా, పట్టణంలోని దుర్గాభవాని, ఉరగాద్రి చౌడేశ్వరి, ఈశ్వరమ్మ అమ్మవార్లు రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చారు.







విజయ దశమిరోజు రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చిన దుర్గాభవాని, ఉరగాద్రి చౌడేశ్వరి, ఈశ్వరమ్మ అమ్మవార్లు

## టీడీపీ నాయకుల దాడిలో గాయపడ్డ గందోడి మారేష్‌కు రూ.50వేల చెక్కు అందజేత

**- మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో అందించిన నాయకులు**

**ఉరవకొండ, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



వైఎస్సార్‌సిపి నాయకుడు గందోడి మారేష్‌కు చెక్కును అందిస్తున్న దృశ్యం

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన కొత్తలో ఆ పార్టీ నాయకుల దాడిలో గాయపడిన ఉరవకొండ పట్టణానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు గందోడి మారేష్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ తరుపున పంపిన 50వేల రూపాయల చెక్కును అందుకున్నారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి పెన్నహోబిళం దేవస్థానం అభివృద్ధి కమిటీ మాజీ ఛైర్మెన్ ఎం.అశోక్‌కుమార్‌తో కలిసి గందోడి మారేష్‌కు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌రామిరెడ్డి, మాజీఎంపీటీసీ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకుడు డి.నాగరాజు, బాబు, హరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంఎల్‌ఏ జన్మదిన వేడుకలు

### రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి

**బత్తలపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణి చేస్తున్న వైకాపా నాయకులు

ధర్మవరం మాజీ ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి జన్మధినాన్ని పురష్కరించుకుని ఆర్డీటి ఆసుపత్రిలో వైకాపా నాయకులు కార్యకర్తలు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆదివారం వైకాపా మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు ఆర్డీటి ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ కరింసాబ్, ముష్టూరు నరసింహారెడ్డి, ఎంపిటీసి సభ్యులు కోటి నరేష్, కోటి సురేష్, గోపాల్, రాంభూపాల్‌రెడ్డి, యోగానందాచారి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై చర్చలకు రాకపోతే నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తాం

**- డిపో ఆవరణలో 8వ రోజు నిరసన తెలిపిన ఉద్యోగులు..**

**ధర్మవరం రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్టిసి ఉద్యోగులు

ఉద్యోగులపై పెరిగిన పని ఒత్తిడి, పనిభారంలను సమస్యలపై చర్చలకు వచ్చిన వాటిని పరిష్కరించని యెడల నిరసన కార్యక్రమాలుమరింత ఉధృతం చేస్తామని ఏపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు డిపో మేనేజర్‌కు తెలిపారు. ఆదివారం డిపో ఆవరణంలో 8వ రోజు ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరిని వీడి వెంటనే సమస్యలను పరిష్కరించే దిశగా డిపో మేనేజర్ వ్యవహరించాలని ఓటి శాతం అధికం కావడం వలన ఉద్యోగులకు పని ఒత్తిడి పెరిగి మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని 1/2019, సర్క్యులర్ అమలు చేయకుండా 70, 71 సర్కులర్ పేరిట ఉద్యోగులను మానసికంగా పనిష్మెంట్ల రూపంలో వేధజంచకూడదని యాజమాన్యం ఉద్యోగులపై పెంచిన పనిభారాలు వెంటనే తగ్గించాలని యూనియన్ నాయకులు కోరారు. ఉద్యోగుల సమస్యలపై అధజకారులు ఇప్పటికైనా స్పందించి చర్చలు నిర్వహించి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అట్లు పరిష్కరించని యెడల ఇప్పటివరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఉద్యోగులు ఈ నెల 14 నుంచి ఎర్ర బ్యాడ్జీలను దరించి నిరసన కార్యక్రమాలు మరింత ఉద్రిక్తం చేస్తామని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు నాగార్జునరెడ్డి, డిపో కార్యదర్శి ముస్తఫా, మల్లికార్జున, మూర్తి తదితర ఉద్యోగులు పేర్కొన్నారు.

## ఆర్డిఓ ఆకస్మిక తనిఖీ

**- కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన ఆర్డిఓ**

**అగళి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



కంట్రోల్ రూమ్‌ను పరిశీలిస్తున్న ఆర్డిఓ

కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 14వ తేది నుంచి 16వ తేదివరకు భారీవర్షాలు ఉన్నందున పై వారి ఆదేశాల మేరకు అగళి మండలంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ఇన్‌చార్జ్ తహాశీల్దారు సుబ్బారావు తెలిపారు. సహాయక చర్యలు అవసరమైన కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9948808499 నెంబర్‌కు సమాచారం అందించాల్సిందిగా తహాశీల్దారు తెలియజేశారు.

## రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

**గుత్తి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



రోడ్డుకు మరమ్మతులు చేసిన దృశ్యం

పట్టణంలోని గాంధీచౌక్, గుంతకల్లు రోడ్డు వర్షాల కారణంగా పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు తాత్కాలికంగా మరమ్మతు చర్యలు చేపట్టారు. ఈ సందర్బంగా యంత్రాలతో రోడ్డుపై గుంతలను కంకరతో పూడిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు ఎంకె చౌదరి, గుత్తి ఆర్ఎస్ కార్యదర్శి రాజా, చికెన్ శీనా, లక్ష్మణ్‌చౌదరి, జక్కలచెరువు ప్రతాప్, పాల్గొన్నారు.

## గుత్తిలో ఘనంగా దసరా ఉత్సవాలు

**గుత్తి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



పల్లకి సేవ దృశ్యం



సాయిబాబా సమాధిని అలంకరించిన దృశ్యం

గుత్తి, గుత్తిఆర్ఎస్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో విజయదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకుని శ్రీషిరిడిసాయిబాబా దేవస్థానంలో బాబా సమాధిని ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే వాసవి మాతను ప్రత్యేకంగా అలంకరించి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. సాయినాథుని ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో వుంచి పల్లకి సేవ నిర్వహించారు. తదుపరి జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం సాయంత్రం చెరువులో అమ్మవారి తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేల సంఖ్యలో భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు. అదేవిధంగా కోటలోని బెనకలబావిలో రేణుక యల్లమ్మతల్లి తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## హామి ఇచ్చారు మాట నిలబెట్టుకొన్నారు

**మడకశిర అక్టోబర్ 13 ప్రభాతవార్త;**



బోరు వేస్తున్న దృశ్యం

ఇచ్చిన హామికి కట్టుబడి బోరు వేసి త్రాగునీటి సమస్యను పరిష్కరించిన వ్యక్తులు మన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు అని బుళ్లసముద్రం మరియు బి.రాయాపురం ప్రజలు ప్రశంసిస్తున్నారు. మండలపరిధిలోని బుళ్లసముద్రం మరియు బి.రాయాపురం గ్రామాలలో త్రాగునీటి కొరత ఉందని ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ఎన్నికల ప్రచార సమయంలో విషయాన్ని తెలియజేశారు. ఆరోజుఎంఎస్.రాజు మాట ఇచ్చారని, ఇచ్చినప్రకారం శనివారం, ఆదివారం రెండుగ్రామాలలో బోర్లు వేయించారు. బుళ్లసముద్రం పంచాయతీలో మూడు ఇంచీలు బి.రాయాపురం గ్రామంలో రెండు ఇంచీల నీరు దొరికిందని మాజీ సర్పంచ్ జైపాల్ తెలిపారు. త్రాగునీటి ఎద్దడిని తీర్చినందుకు బుళ్లసముద్రం బి.రాయాపురం గ్రామస్తులు ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రాధాకృష్ణ, క్లస్టర్ ఇంఛార్జ్ నాగేంద్ర, జనసేన నాయకులు నాగభూషణ, ఎస్సీ సెల్ నాగేష్, కిరణ్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండండి

**- మండల వ్యవసాయ అధికారి పి.కృష్ణకుమారి**

**కనగానపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



మండల వ్యవసాయ అధికారి పి.కృష్ణకుమారి

ఈ నెల 17వ తేది వరకు శ్రీ సత్యసాయి జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి పి.కృష్ణకుమారి తెలిపారు. వ్యవసాయ అధికారి పి.కృష్ణకుమారి మాట్లాడుతూ.. మండలంలోని రైతులు ఖరీఫ్‌లో సాగు చేసి కోతకి వచ్చిన వేరువనగ లేదా ఇతర పంటలకు భారీ వర్ష ప్రభావం వలన నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పంట కోతను వాయిదా వేసుకోవాలన్నారు. అంతే కాకుండా ఇప్పటికే పంట కోత తర్వాత పొలంలో ఉంచినట్లైతే వర్షానికి తడవకుండా తగు జాగ్రత్తలు వెంటనే తీసుకోవాలని ఆమె తెలిపారు. వరి లేదా ఇతర పంట పొలాలలో కూడా ఎక్కువగా నీరు నిలవకుండా అధిక నీరు బయటికి వెళ్లేలాగా కాలవలు ఏర్పరచుకోవాలని మండలంలోని రైతులను ఆమె కోరారు.

## విహారయాత్రలో విషాదం

### ఒకరు గల్లంతు ఒకరు మృతి

**పెనుకొండ, అక్టోబర్ 13 ప్రభాతవార్త:**



మృతి చెందిన హనీష్ ఖాన్ ఫైల్‌ఫోటో

మండల పరిధిలోని గొల్లపల్లి రిజర్వాయర్లో ఆదివారం నాడు దసరా పండుగ సందర్బంగా విహారయాత్రకు వచ్చిన రెండు కుటుంబాలకు చెందిన వ్యక్తులు ఒకరు గల్లంతుకాగా మరొక్కరు మృతి చెందారు. హిందూపురం పట్టనానికి చెందిన హానిష్‌ఖాన్ (42)కుటుంబ సభ్యులతో కలిసి గొల్లపల్లి రిజర్వాయర్కు వచ్చారు. విహారయాత్రలో భాగంగా రిజర్వాయర్లో ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందారు. సంఘటనను గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని ఒడ్డుకు చేర్చారు. తదనంతరం పెనుగొండ ప్రభుత్వాసుపత్రికి శవ పరీక్ష నిమిత్తం తరలించా రు. ఇదిఇలాఉండగా మండలపరిధిలోని అమ్మవారుపల్లికి చెందిన కృష్ణారెడ్డి కుమారుడు చంద్రశేఖర్‌రెడ్డి సైతం మిత్రులతో కలిసి రిజర్వాయర్లో సరదాగా ఈత కొడుతూ గల్లంతయ్యాడు. మిత్రులు చంద్రశేఖర్‌రెడ్డి కనిపించకపోవడంతో సమాచారాన్ని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలియజేయడంతో రంగంలో దిగిన పోలీసులు ఫైర్ సిబ్బంది ఆదివారం బాగా పొద్దుపోయేదాకా చంద్రశేఖర్‌రెడ్డి కోసం గాలించారు. అయితే ఎలాంటి ఆచూకి తెలియక పోవడంతో పోలీసులు ఫైర్ సిబ్బంది వెనుతిగారు. ఘటనపై కియా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వైసీపీని వీడారు.. సైకిల్ ఎక్కారు..!

**మడకశిర టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



వైసీపీ పార్టీని వీడిన నాయకులకు టిడిపి కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి

మండల పరిధిలోని వైభిహల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితర నాయకుల ఆధ్వర్యంలో సుమారు 30 మంది కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వైసీపీని వీడి తిమ్మేగౌడ్, హనుమంతగౌడ్, శశికుమార్, రాధాకృష్ణ, గంగప్ప, హనుమంతరాయప్ప, నాగరాజు, జగదీష్ నాయకులకు తె లుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని మెచ్చుకొని వైసీపీ నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో నీటి సమస్య పరిష్కారం

**అగళి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



బోరు తవ్వుతున్న దృశ్యం

మండల పరిధిలోని పి.బ్యాడిగెర గ్రామంలో దాదాపు పదేళ్లుగా తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. సదరు సమస్యను మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామికి సమస్యను గ్రామస్తులు వివరించారు. నియోజకవర్గంలో నీటి సమస్య తలెత్తకుండా 100 బోర్లను తవ్విస్తానని ఎమ్మెల్యేతోపాటు ఇన్‌చార్జ్ గుండుమల హామీ ఇవ్వడం తో 82వ బోరును పి.బ్యాడిగెర గ్రామంలో తవ్వించగా సంవృద్ధిగా నీరు పడటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రాజుతోపాటు ఇన్‌చార్జ్ గుండుమలకు జడ్పిటిసి ఉమేష్‌కు, కుమారస్వామికి, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా మధూడి గొల్లహట్టి గ్రామంలో తాగునీటి బోరుకు అమర్చిన మోటారు చెడిపోవడంతో ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ గుండుమల ఆదేశాల మేరకు చెడిపోయిన మోటారును మరమ్మత్తు చేయించినట్లు తెలిపారు.

## తేదేపా పట్టణ అధ్యక్షుడు మనోహర్ చికిత్స కోసం ఆర్థికసాయం

**మడకశిర అక్టోబర్ 13 ప్రభాతవార్త;**




మనోహర్‌కు ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

తేదేపా పట్టణ అధ్యక్షుడు మనోహర్‌కు చికిత్స కోసం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ఆర్థిక సాయాన్ని అందించారు. మనోహర్‌కు శుక్రవారం గుండెపోటు రావడంతో అనంతపురంలోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స కోసం చేర్పించి అక్కడి నుండి మైరుగైన చికిత్స కోసం బెంగళూరులోని ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా అతని వైద్య ఖర్చుల కోసం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు 3 లక్షల రూపాయలు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి 2 లక్షల రూపాయలు చొప్పున మొత్తం 5 లక్షల రూపాయలను అందించారు. ఈ సందర్భంగా వారు మనోహర్ కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.

## వసంతాలతో ముగిసిన దసరా ఉత్సవాలు

**తాడిమర్రి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



వసంతాలు జరుపుకుంటున్న దృశ్యం

తాడిమర్రి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గత 10 రోజులుగా నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలు ఆదివారం నాటి వసంతోత్సవాలతో ముగిసినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఆదివారం ఉదయాన్నే కన్యకా పరమేశ్వరి ఉత్సవ విగ్రహాన్ని రథంలో ఉంచి గ్రామ పుర వీధుల్లో నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్య వైశ్యులు వసంతోత్సవాల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలు రకాల రంగోళీలు చల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య గ్రామోత్సవం జరిగింది. ఊరేగింపులో అమ్మవారికి ఫల పుష్పాలు, కానుకలు భక్తులు సమర్పించుకున్నారు. అలాగే ఆలయంలో నిర్వహించిన లాలోత్సవం కార్యక్రమంలో అందంగా అలంకరించిన ఊయలలో అమ్మవారి మూల ఉత్సవ విగ్రహాన్ని ఉంచి మహిళల ఊయల పాటలతో కార్యక్రమాన్ని ముగించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.




## చెన్నపట్టణ విధానసభ ఉప ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా నిఖిల్ కుమారస్వామి

### - అభ్యర్థిని ప్రకటించిన కేంద్రమంత్రి కుమారస్వామి

చెన్నపట్టణ (రామనగరజిల్లా ),అక్టోబర్ 13,ప్రభాతవార్త ప్రతినిధి:



రామనగర జిల్లాలో ఆదివారం మీడియాతో మాట్లాడిన కేంద్రమంత్రి కుమారస్వామి

చెన్నపట్టణ విధాన సభ ఉప ఎన్నికల్లో జెడిఎస్ తరపున ఎన్డీయే అభ్యర్థిగా నిఖిల్ కుమారస్వామి పోటీ చేస్తారని దళపతి కుమారస్వామి ప్రకటించారు. ఆయన ఆదివారం రామనగరజిల్లా చెన్నపట్టణలో పార్టీ కార్యకర్తల సమావేశం జరిపిన తరువాత మీడియాతో మాట్లాడారు. ఈ విధాన సభ సీటును జెడిఎస్ రెండుసార్లు గెలుచుకుంది. ఇక్కడ మాపార్టీకు కేడర్ ఓటర్లు ఉన్నారు. ఈసీటును బిజెపికు ఇవ్వబోమని కుమారస్వామి చెప్పారు. మరో నాలుగైదు రోజుల్లో కర్ణాటక మూడు అసెంబ్లీ ఉప ఎన్నికల తేదీని ఎన్నికల సంఘం ప్రకటించే వీలుందని కేంద్రమంత్రి అన్నారు. ఆలోపు బిజెపి అధిష్టానంతో మరోసారి చర్చించి నిఖిల్‌కుమారస్వామి పేరును ఫైనల్ చేస్తామన్నారు. ఇక్కడ చెన్నపట్టణలో జెడిఎస్‌పార్టీకు 80వేలమంది ఓటర్లు ఉన్నారు. గత రెండు సార్లు ఈఓటర్లు జెడిఎస్‌కు సపోర్టుచేసి నన్ను గెలిపించారు. ఈసీటులో మూడోసారికూడా జెడిఎస్‌పార్టీ పోటీ చేయనుంది. జెడిఎస్ పార్టీ గెలుపొందటం ద్వారా నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయే సర్కారుకు విజయాన్ని ఇవ్వనుందని కుమారస్వామి చెప్పారు. ఇక్కడ సిపి. యోగేశ్వర్ పోటీ చేస్తారా అనేది బిజెపి నాయకత్వం తేల్చాల్సి ఉంది. ఆ పార్టీ నాయకత్వం ఇప్పటికే నాకు మాటిచ్చారు. చెన్నపట్టణ ఉప ఎన్నికల్లో జెడిఎస్ అభ్యర్థిని పోటీ చేయాలని సూచించారు. ఈ గ్యారంటీతోనే నేను చెన్నపట్టణలో ఇప్పటికే పలు ఫిర్కాల వారీగా పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశాలను నిర్వహించి ప్రజాభిప్రాయాన్ని కూడగట్టాను. అందరూ నిఖిల్ కుమారస్వామినే అభ్యర్థిగా నిలపాలని కోరుతున్నారు. వారందరి అభిప్రాయాల మేరకు నిఖిల్ ఈ ఉప ఎన్నికల్లో పోటీకి దిగుతాడని కేంద్ర మంత్రి అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే లోపే మాపార్టీ తన అభ్యర్థిని ప్రకటించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనుందన్నారు. ఈసీటులో ఒకరకంగా అధికృతంగానే కేంద్రమంత్రి నిఖిల్‌కుమారస్వామి అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. మరోపక్క బిజెపి నాయకులు అయిదుసార్లు ఇక్కడ నుంచి పోటీచేసిన సిపి. యోగేశ్వర్ ఎలాంటి తీర్మానం చేస్తారనేది దానిపైన ఇక్కడ ముఖాముఖి పోటీ లేదా ముక్కోణపు పోటీ ఆధారపడి ఉంది.

## రేణుకాస్వామి హత్యకేసులో ప్రముఖసాక్షికు దర్శన్‌అనుచరుల చేత బెదిరింపులు

### - దర్శన్‌కు కొత్త సమస్య

బెంగళూరు,అక్టోబర్ 13,ప్రభాతవార్త ప్రతినిధి

రేణుకాస్వామి హత్యకేసులో జైలుపాలైన కన్నడ సిన్మా ప్రముఖ హీరో దర్శన్ బెయిల్ ఇవ్వాలా వద్దా అనే అంశం పైన హైకోర్టు సోమవారం తీర్మానం ప్రకటించే వీలున్న నేపథ్యంలోనే ఆయనమీద ఆదివారం మరో కొత్త సమస్య ఎదురైంది. దర్శన్ కేసు ప్రముఖ సాక్షి రేణుకాస్వామి మృత దేహాన్ని మొదట చూసిన ఆటో డ్రయివర్ ఆర్ముగం ఈకేసులో ముఖ్యమైన ఐ విట్నేస్ కావటంతో అతడు దర్శన్‌కు వ్యతిరేకంగా సాక్ష్యం ఇవ్వకుండా చూసేందుకు దర్శన్ అనుచరులుకొందరు ఆదివారం ఆర్ముగంకు ఫోను చేసి దర్శన్ కేసులో ఎలాంటి ఐ విట్నేస్ ఇవ్వకూడదని తాకీదు చేశారు. దీనిని ఉల్లంఘించి దర్శన్‌కు వ్యతిరేకంగా కోర్టులో సాక్ష్యం మాట్లాడితే పరిణామాలు ఎదిరించాల్సి ఉంటుందని నందా అనే రౌడీ చేత ఆర్ముగంకు ఫోను బెదిరింపులు వచ్చాయని సదరు ఆటో డ్రయివరు ఇవాళ బెంగళూరు సిసిబి పోలీసులకు ఈమేరకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం అందింది. ఇది జరిగితే దర్శన్‌కు బెయిల్ ఇచ్చే మాట అటుంచి హత్యకేసులో సాక్ష్యాలను నాశనం చేస్తున్నాడనే మరో కొత్త కేసు ఎదిరించాల్సి ఉంటుంది. ఆటో డ్రయివర్ ఆర్ముగం ఇచ్చే స్టేట్‌మెంటు పైన దర్శన్ బెయిల్ ఆధారపడి ఉంది.

## చిక్కమగళూరు జిల్లాలో 88ప్రదేశాలు మహా డేంజర్ నివాస యోగ్యం కాదు

### - జియలాజికల్ సర్వే ఇండియా నివేదిక

చిక్కమగళూరు,అక్టోబర్ 13,ప్రభాతవార్త ప్రతినిధి

చిక్కమగళూరు జిల్లాలోని పర్వత ప్రాంతాల్లో గతంలో విచ్చలవిడిగా నిర్మించిన రిసార్టులు, స్టే హోంలు,హోటళ్లు, పర్యాటక హోటళ్ల వలన అక్కడి పర్వత ప్రాంతం పరిసరాలు ప్రమాదకరంగా మారాయని జియలాజికల్ సర్వే ఇండియా నివేదిక సర్వే జరిపి చిక్కమగళూరు జిల్లా కలెక్టర్‌కు నివేదికను సమర్పించింది. ఈమేరకు ఆదివారం జిల్లా యంత్రాంగం సదరు సర్వే ఇండియా నివేదిక గురించి ఉన్నతస్థాయి సమావేశం జరిపి చర్చించింది. ముళ్లయ్యన గిరి, చంద్రద్రోణ పర్వతం, కెమ్మణ్ణుగుండి, కుద్రేముఖ, చార్మాడి ఘాట్ ప్రాంతాల్లోని 88ప్రదేశాలు చాలా డేంజరస్ స్థాయిలో ఉన్నాయని ఇక్కడ ఇప్పటి పరిస్థితుల్లో నివాస యోగ్యం కావని నివేదిక వెల్లడించింది. రిసార్టు,హోటళ్ల పర్యాటక స్పాట్ల కోసం జేసిబిలు, పెద్ద పెద్ద పొక్లెయిన్లతో కొండలను తవ్వి నేలను చదును చేయటంతో అక్కడి పర్వత సానువులు కదిలిపోయాయి. భారీ వర్షాలు కురిస్తే పర్వత ప్రాంతాల్లోని కాఫీతోటలు ఆపైన ఉన్న కొండ మట్టి చరియలు విరిగిపడి ప్రమాదం సృష్టించనున్నాయని నివేదిక పేర్కొంది. జియలాజికల్ సర్వే ఇండియా గుర్తించి ప్రాంతాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకూడదని మనవి చేశారు. ఒకవేళ ఈనివేదికను పక్కనపెట్టి కొండల్లో కోనల్లో రహదారుల నిర్మాణాలు కట్టడాల నిర్మాణాలు చేపడితే ప్రమాదం తీవ్రత మరింతంగా ఉంటుందని సమాచారం తెలియజేశారు. ఒక పక్క అటవీశాఖ చిక్కమగళూరు కొండల్లో అక్రమ నిర్మాణాలను ఖాళీ చేయిస్తుంటే మరోపక్క సర్వే ఇండియా నివేదిక డేంజరస్ ప్రదేశాల పట్టికను తయారు చేసింది.

## రామనగరం జిల్లాలో ప్రియుడి పిచ్చిలో పడి ఇద్దరు కన్నకొడుకులను కడతేర్చిన దుష్టమహిళ అరెస్టు

రామనగర,అక్టోబర్ 13,ప్రభాతవార్త ప్రతినిధి

రామనగర పట్టణంలోని ఒక ప్రాంతంలో యువకుడి ప్రేమ మత్తులో పడిపోయిన ఒక వివాహిత మహిళ తన కార్యకలాపాలకు ఇద్దరు కొడుకులు అడ్డుగా ఉన్నారని భావించి పథకం ప్రకారం రెండువారాల్లో ఇద్దరు కుమారులను కడతెర్చిన మహిళ ఉదంతం ఇది. రామనగరలోని ఐజూరు పోలీసుస్టేషన్‌కు అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోనికి దిగి విజయమ్మ అనే వివాహిత మహిళను ఆమె ప్రియుడును అదివారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సదరు మహిళ తన ఆరేళ్ల కొడుకు వాంతులు విరేచనాలతో మృతి చెందాడని శనివారం సాయంత్రం అక్కడి శ్మశానంలో పూడ్చిపెట్టేందుకు తీసుకురాగా సదరు కాటికాపరి మృత బాలుడిని ఖననం చేశాడు. ఇదే మహిళ రెండువారాల కిందట ఇదే సమయంలో తన మరో కొడుకును ఇక్కడకు తీసుకువచ్చి పూడ్చిపెట్టింది. ఈకేసులో ఏదో తిరకాసు ఉందని అనుమానించిన కాటికాపరి ఐజూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేయగా రంగంలోనికి దిగిన పోలీసులు సదరు ప్రేయసి ప్రియులను అరెస్టు చేసి విచారణ జరపగా తమ ప్రేమ కోసమే ఇద్దరు బాలురిని హత్య చేసినట్లు అంగీకరించారు. పోలీసులు కేసునమోదు చేసుకున్నారు.

## బెళగావి సవదత్తి యల్లమ్మదేవి బెట్ట అభివృద్ధికి సర్కారు సిద్ధం

### - సిఎం సిద్ధరామయ్య



యల్లమ్మదేవి బెట్ట అభివృద్ధి పనుల గురించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.

సవదత్తి (బెళగావిజిల్లా ),అక్టోబర్ 13,ప్రభాతవార్త ప్రతినిధి

బెళగావి జిల్లా సవదత్తి తాలూకా సవదత్తిలోని యల్లమ్మదేవి కొండను అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు సర్కారు సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పారు. ఆయన ఆదివారం బెళగావి జిల్లాలోని సవదత్తియల్లమ్మ దేవాలయం అభివృద్ధి పనుల గురించి కొత్తగా ఏర్పాటు చేసిన యల్లమ్మదేవి దేవాలయం అభివృద్ధి కార్యాలయం ప్రారంభం కార్యక్రమంలో మాట్లాడారు. యల్లమ్మదేవికు కర్ణాటక తెలంగాణ,మహారాష్ట్ర గోవా రాష్ట్రాల్లో పెద్దసంఖ్యలో భక్తులు ఉన్నారు. భక్తులకు సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయనుందని సిఎం చెప్పారు. అంతకు ముందు మీడియాతో మాట్లాడిన సిద్ధరామయ్య ముడా కేసును సాకుగా పెట్టి నా రాజీనామాను డిమాండ్ చేస్తున్న విజయేంద్ర మొదట ఆయన తండ్రి పోక్సో కేసు గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు. పోక్సో కేసులో బెయిల్ మీద ఉన్న యడ్యూరప్ప చేత రాజీనామా ఇప్పించి ఆ తరువాత నా రాజీనామాకు విజయేంద్ర డిమాండ్ చేస్తే బాగుంటుందన్నారు. బిజెపి నాయకులు ఒట్టి అబద్దాలకోరులు. వారికి కర్ణాటకలో కాంగ్రెస్ సర్కారు ప్రజారంజకంగా పరిపాలించటాన్ని చూసి ఓర్వలేక పోతున్నారు. ఎలాగైనా కాంగ్రెస్ సర్కారును కూలదోసేందుకు చాలా ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ మాట్లాడుతూ కర్ణాటక సర్కారు అమలుచేస్తున్న శక్తి పథకం వలన కోట్లాదిమంది మహిళలు రాజ్యంలోని అన్ని ప్రముఖ దేవాలయాలను సందర్శించి పూజలు చేసి పుణ్యం మూటకట్టుకుంటున్నారు. పేద మహిళలు తమకు బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని కల్పించిన సిఎం సిద్ధరామయ్య పేరిట పలు దేవాలయాల్లో అర్చనలు చేయిస్తున్నారు. కొందరు మహిళలు ఏకంగా ధర్మస్థళ మంజునాథ స్వామి దేవాలయంలో సిద్ధరామయ్య పేరిట పూజులచేసి ఆయన నూరు కాలాలు చల్లగా ఉండాలని దేవుడ్ని ప్రార్థించారు. మహిళా శక్తే కర్ణాటక సర్కారును రక్షించి నడిపిస్తోందని అన్నారు. సిద్ధరామయ్యపైన ఎవరెన్ని ఆరోపణలు చేసినా కూడా ఆయనే మా నాయకుడు అని ఉపముఖ్యమంత్రి చెప్పారు. సభలో మంత్రులు సతీష్ జారకిహొళి,లక్ష్మి హెబ్బాళ్కర్ పలువురు ఎంఎల్ఎలు పాల్గొన్నారు.

## మైసూరు నాడదేవత చాముండేశ్వరీ దేవి కృప కన్నడ ప్రజలపై ఉండాలి

### - ప్రజలు సుఖశాంతులతో ఉండాలి సిఎం వేడికోలు

మైసూరు,అక్టోబర్ 13,ప్రభాతవార్త ప్రతినిధి



మైసూరు రాజప్రసాదంలో చాముండేశ్వరీ దేవి అంబారీకు పూలు చల్లి జంబూసవారిని ప్రారంభించిన సిఎం సిద్ధరామయ్య

విశ్వవిఖ్యాత మైసూరు దసరా ఉత్సవాల్లో విజయదశమి రోజు న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నాడదేవత చాముండేశ్వరీ దేవికు అంబారీపైన విచ్చేసిన దేవికు పూజలు జరిపి పూలహారం వేసి పూలుచల్లి అధికృతంగా జంబూసవారి ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈయన వెంట ఉపముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ జిల్లా ఇంఛార్జీ మంత్రి డాక్టర్ హెచ్‌సి.మహదేవప్ప తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సిఎం మాట్లాడుతూ మైసూరు దసరా ఉత్సవాల్లో అతి ఎక్కువసార్లు తాను జంబూసవారి ఉత్సవాలను ప్రారంభించి దేవి చాముండేశ్వరీకు పూజలు చేసిన ధన్యభావం తనకు కలిగిందని చెప్పారు. ఈ దేవి కృప వలన ఈసారి రాజ్యంలో అన్నిచోట్ల వానలు బాగాకురిసి రైతులు సకాలంలో పంటలు పండిస్తున్నారని చెప్పారు. రైతుల ఇంట ఈసారి సిరులు కురుస్తాయన్న నమ్మకం తనకు కలిగిందని సిఎం చెప్పారు. ప్రజల ఈతిబాధల నుంచి రక్షించి సుఖశాంతులతో బ్రతికే ఈఏడాది కలిగిందన్నారు. నిరుడు రాజ్యం నెలకొన్న భీకర కరువు పరిస్థితులనుంచి రైతులు బయటపడి ఈసారి ఆశాదాయకంగా పంటలు పండించే పరిస్థితి నెలకొందని అన్నారు. కాగా ఈ ఉత్సవంలో అనేక జిల్లాల స్థబ్దచిత్రాలు (టాబ్లాయిడ్ ) ప్రదర్శనగా మైసూరు పురవీధుల్లో 12కిలోమీటర్ల మేరకు పాల్గొన్నాయి. విజయదశమి జంబూసవారి ఉత్సవంలో కెప్టెన్ అభిమన్యు గజరాజు చాముండేశ్వరి అమ్మవారి బంగారు విగ్రహం ఉన్న 750కిలోల బంగారు అంబారీని మోస్తూ ఉత్సవంలో గంభీరంగా అడుగులు వేయగా దీన్నను సరంచి మరో 8ఏనుగులు యాత్రలో పాల్గొన్నాయి. ఆ సాయంత్రం బన్నీ మంటపం మైదానంలో 1500డ్రోన్లతో ఆకాశంలో అద్భుతాలను నిపుణులు ఆవిష్కరించారు. ఎలాంటి సమస్యలు రాకుండా మైసూరు జంబూసవారి ఉత్సవాలను విజయవంతం చేసిన మైసూరు జిల్లా యంత్రాంగానికి సిఎం ధన్యవాదలు తెలిపారు.

## నేడు బెంగళూరుకు కావేరి అయిదోస్టేజిలో 110గ్రామాలకు కావేరి నీరు సరఫరా ప్రారంభం

బెంగళూరు,అక్టోబర్ 13,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరు నగర ప్రజల దాహార్తి తీర్చేందుకు బెంగళూరునగరంలో కొత్తగా చేరిన 110గ్రామాలకు కావేరినీటిని అందించే కావేరి అయిదోస్టేజి ద్వారా నేడు తాగునీటిని సరఫరా చేయనున్నారు. మైసూరు జిల్లా మళవల్లి తాలూకాలోని తొరెకాడనహళ్లి వద్ద ఉన్న శివా ఆనకట్ట నుంచి బెంగళూరుకు అయిదో స్టేజి ద్వారా తాగునీటి ప్రాజెక్టును సిఎం సిద్ధరామయ్య ప్రారంభించనున్నారు. గత విధానసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ బెంగళూరు ఓటర్లకిచ్చిన హామీ మేరకు ఈప్రాజెక్టును ఇవాళ ప్రారంభించి నగరానికి నీరు అందించనున్నారు. కావేరి అయిదోస్టేజి ద్వారా కనకపుర రోడ్డు గుండా బెంగళూరు బనశంకరి వరకు ఈ భారీ నీటిపైపులు వెళ్లే మార్గంలోని 110 గ్రామాలకు కూడా కావేరి నీరు అందనుంది. ఈ కార్యక్రమంలో బెంగళూరు నగరాభివృద్ధిశాఖ మంత్రి డి.కె.శివకుమార్ తదితరులు పాల్గొంటారు.

## మురుదేశ్వర వద్ద సముద్రంలో బెంగళూరు యువకుడు మునక

### - రక్షణకు వచ్చిన కోస్తారక్షణా దళాలు

మురుదేశ్వర ( ఉత్తరకన్నడజిల్లా ),అక్టోబర్ 13,ప్రభాతవార్త ప్రతినిధి



మురుదేశ్వర వద్ద యువకుడిని రక్షించిన కోస్తా రక్షణా బలగం యోధులు.

ఉత్తరకన్నడ జిల్లా అంకోలాతాలూకా మురుదేశ్వర వద్ద ఆదివారం పర్యాటకం కోసం వచ్చిన బెంగళూరు యువకుడు ఒకరు సముద్రంలో ఈతకు వెళ్లి మునిగిపోవటంతో వెంటనే కోస్తారక్షణాదళం యోధులు సదరు యువకుడిని రక్షించి ఒడ్డుకు చేర్చారు. మురుదేశ్వర బీచ్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు బెంగళూరు నుంచి స్నేహితులతో మురుదేశ్వర దేవాలయాన్ని చూసేందుకు వచ్చిన కె.పునీత్ (19) అనే యువకుడు స్నేహితులతో కలిసి సముద్రంలో ఈతకొట్టేందుకు దిగగా భారీఅలలు యువకుడిని సముద్రంలోనికి లాక్కెళ్లాయి. దీంతో మిగతా స్నేహితులు సాయం కోసం కేకలు పెట్టగా కోస్తాభద్రతా దళాలకు చెందిన నలుగురు యోధులు వెంటనే సముద్రంలోనికి దూకి యువకుడిని ప్రాణాలతో సురక్షితంగా ఒడ్డుకు తీసుకు వచ్చారు. ఇటీవల రోజుల్లోమురుదేశ్వరవద్ద సముద్రం బీచ్ నిర్వహణ సక్రమంగా లేకపోవటంతో పలువురు యువకులు నీటిపాలై మృతి చెందారు. ఇక్కడ నిర్వహణ లోపాన్ని సరిచేసి సమర్థవంతంగా బీచ్ నిర్వహణ జరపాలని భక్తులు కోరుతున్నారు.

## ఘనంగా కాలమ్మ ఉత్సవ వేడుకలు

### - జంబు స్వారీ వేడుకలు

అగళి, అక్టోబర్ 13 ప్రభాతవార్త





కాలమ్మ దేవతను అలంకరించిన దృశ్యం, ఎద్దులను అలంకరించి జంబు స్వారీ చేస్తున్న దృశ్యం

దసరా వేడుకల్లో భాగంగా మహార్ నవమి రోజు కాలమ్మ దేవతను వివిధ రకాల పూలతో బంగారు, వెండి ఆభరణాలతో అలంకరించి అగళి పుర వీధుల్లో ఊరేగించారు. శంకరేశ్వర స్వామి దేవాలయం వద్ద పూజలు నిర్వహించారు. కాళికా మాత పూజల్లో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పురాతన కళలు, కనుమరుగు అవుతున్న వేళ, దసరా అంటే గుర్తుకు వచ్చే పాత కాలపు జ్ఞాపకాలను ఒక్కసారిగా రామాపురం గ్రామస్తులు నెమరు వేసుకున్నారు. ఎద్దులను వివిధ రకాల పూలతో రంగురంగు కాగితాలతో, ఎద్దులతోపాటు ఎద్దుల బండ్లను అలంకరించి గత 60, 70 సంవత్సరాల క్రితం జంబు స్వారి ఎంతో ఘనంగా నిర్వహించేవారు. ఆ విధంగానే రామాపురం గ్రామస్తులు మహర్నవమి రోజు ఎద్దులను, బండ్లను అలంకరించి అగళి పుర వీధుల్లో జంబు స్వారి నిర్వహించారు. అగళి జడ్పిటిసి ఉమేష్ జంబు స్వారీ వేడుకల్లో పాల్గొని రైతుకలు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న వారిపై వరుస దాడులు

### - ముగ్గురిపై కేసు నమోదు

అగళి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

అగళి మండలం పూర్తిగా కర్ణాటక సరిహద్దులో ఉన్నందున మండలంలో అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఎస్ఐ వీరేష్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ శ్రీరాములు, సిబ్బంది అక్రమ మద్యం అమ్మకం దారులపై దాడులు నిర్వహించారు. పి.బ్యాడిగెరలో వన్నేశప్ప అను వ్యక్తి మద్యం అమ్ముతుండగా 25 మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ శ్రీరాములు తెలిపారు. అదే విధంగా ఐ తొనసన పల్లిలో నాగరాజు, మద్యం అమ్ముతుండగా 30 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. వరుస దాడుల్లో భాగంగా గ్యారగొండనపల్లి గ్రామంలో హనుమంతరాయప్ప, మద్యం అమ్ముతుండగా 25 మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. బాలకార్మిక వ్యవస్థను గురించి వివరించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగి వీరంగం సృష్టించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కర్ణాటక మద్యం అక్రమ ఇసుక రవాణ్యా, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉ పేక్షించేది లేదని తెలిపారు.

## విశ్వ విద్యాలయంలో ప్రభుత్వం మద్యం టెండర్లను నిర్వహించడాన్ని ఖండిస్తున్నాం

### - పిడిఎస్‌యు విద్యార్థి సంఘం

కణేకల్లు, అక్టోబర్ 13 ప్రభాతవార్త:



విలేఖర్లతో మాట్లాడుతున్న పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్

ప్రభుత్వం విశ్వ విద్యాలయాల్లో మద్యం టెండర్లను నిర్వహించడాన్ని ప్రగతిశీల విద్యార్థి సంఘం ఖండిస్తున్నాట్లు పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలలో ఎంతో ప్రతిష్టాత్మమైనటువంటి జేఎన్‌టియూ నందు అనంతపురం జిల్లా అధికారులు రాబోవు మద్యం టెండర్లను నిర్వహించడం విశ్వ విద్యాలయ కీర్తిని దిగజార్చడమేఅన్నారు. అధికారుల తమ స్వలాభం కోసం వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసించే కేంద్రమైనటువంటి విశ్వ విద్యాలయం ఆడిటోరియంను ఇలా మద్యం టటెండర్లకు ఉపయోగించుకోవడం చాలా భాధాకరమన్నారు. ఈ టెండర్లను నిర్వహించడాన్ని ఎవరు కూడా వ్యతిరేకించరు కానీ ఎక్కడైతే బావితరాలకు విద్యాబుద్దులు అందించే స్థావరాలను ఇలా మద్యం టెండర్లకు ఉపయోగించడం ప్రభుత్వంకు సిగ్గుచేటని, విశ్వ విద్యాలయాలు నేటివి నిరంతరం పరిశోదన కేంద్రాల నిలయాలుగా ఉన్నటువంటి ఈ స్థలాల్లో ఇలా మద్యం టెండర్లను నిర్వహించడం వలన విద్యార్థుల దృష్టిని మళ్లించడమే ఈ ప్రక్రియను జిల్లాలోని విద్యావంతులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలి అన్నారు. ఎక్కడైతే మద్యం టెండర్లు నిర్వహిస్తున్నారో ఈ ఆడిటోరియం నందు వేలాది మంది విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రదర్శించే ప్రదేశమని మరిచిపోయి ప్రభుత్వ అధికారులు ఈ ఆడిటోరియంను ఉపయోగించుకోవడం చాలా బాధాకరమని, దీనిని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా వ్యతిరేకిస్తున్నామన్నారు.

## విద్యుత్ ఘాతంతో గొర్రెల కాపరి మృతి

డి.హీరేహాళ్, అక్టోబర్ 13 ప్రభాతవార్త



విద్యుదాఘాదంతో మృతి చెందిన గొర్రెల కాపరి

విద్యుత్ ఘాతం తో గొర్రెల కాపరి ఎర్రిస్వామి (16) మృత్యువాత పడటంతో దసరా పండుగ పూట గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి వివరాల మేరకు శనివారం డి.హీరేహాళ్ గ్రామంలోని కురుబ నాగరాజు, లక్ష్మీ దంపతుల కుమారుడు దినచర్యలో భాగంగా గొర్రెల మేపేందుకు అడవికి వెళ్లాడన్నారు. రోజులాగే మృతుడు మరో గొర్రెల కాపరి హోసకోట దుర్గప్పతో కలిసి గొర్రెలను మేతకు తీసుకుని మండల పరిధిలోని హీర్దేహాళ్ గ్రామ సమీపంలో గొర్రెలను మేపుతుండగా సంఘటన చోటు చేసుకుందని ఎస్సై తెలిపారు. శుక్రవారం రాత్రి ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురవడంతో విద్యుత్తు స్టే వైరుకు విద్యుత్తు సరఫరా కావడంతో పొరపాటున దానికి తగిలిన యువకుడు కింద పడిపోయాడని, సహచర గొర్రెల కాపరి తల్లిదండ్రులకు ఛరవాణి ద్వారా సమాచారం అందించారని, వెంటనే తల్లిదండ్రులు సంఘటన స్థలానికి చేరుకొన్నారని ఎస్సై చెప్పారు. సంఘటనా స్థలానికి చేరుకున్న మృతుడి కుటుంబ సభ్యులు హుటాహుటిన బళ్లారి విమ్స్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారని ఎస్సై తెలిపారు. మృతుడు తల్లి లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై చెప్పారు.

## హుబ్బళ్లిలో సిఎం ప్రోగ్రామ్‌లో నల్లజెండాలు ప్రదర్శించిన బిజెపి కార్యకర్తలు అరెస్టు

హుబ్బళ్లి, అక్టోబర్ 13,ప్రభాతవార్త ప్రతినిధి

ఉత్తర కర్ణాటక సమస్యలను పరిష్కరించాలంటూ ఆదివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పాల్గొన్న ఎస్సీబాలుర హాస్టళ్ల నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమంలో సిఎంకు వ్యతిరేకంగా నల్లజెండాలను ప్రదర్శించిన 400మంది బిజెపి కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. హుబ్బళ్లిలోని కాలేజీ విద్యార్థినులను హత్యచేసిన దుండగులపైన సిద్ధరామయ్య సర్కారు కేసులు ఎత్తివేయడాన్ని నిరసిస్తూ బిజెపి నిరసన ఆందోళన చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ ఆందోళనలో పాల్గొన్నయువకులు సిఎంకు వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ నల్లజెండాలు ప్రదర్శించటంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు.

## తుఫాన్ ముందస్తు జాగ్రత్తలపై సమీక్షా సమావేశం



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు

నంబులపూలకుంట, అక్టోబర్ 13 ప్రభాతవార్త

తుఫాన్ ముందస్తు జాగ్రత్తలపై మండల, గ్రామస్థాయి అధికారులతో తహశీల్దారు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు నరేంద్రకుమార్ మాట్లాడుతూ.. తుఫాన్ పరిస్థితులపై ఎప్పటికప్పుడు మండల అధికారులతో సమన్వయంలో ఉండి ప్రజలకు అప్రమత్తం చేయాలంటూ ఆయన మాట్లాడారు. ఇందులో భాగంగా పల్లె ప్రాంతాల్లో పాత భవనాల్లో నివసించే వారికి తగు సూచనలు ఇవ్వాలని వారు సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలను ఎమర్జెన్సీ సర్వీస్ గురించి మెడికల్ డిపార్టుమెంట్‌తో చర్చించడం జరిగింది. అలాగే ఎంపిడిఓ మాధవరెడ్డి మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు మండలంలో పారిశుద్ధ్య పరిస్థితులను గమనిస్తూ దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వంకవాగు ప్రాంత్రం దగ్గరలో నివసించే వారిని ఖాళీ చేయించి సమీపంలోని సచివాలయాలకు, రైతు సేవా కేంద్రాలకు తరలించమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. వేరుశనగ సాగు చేస్తున్న రైతులకు పంట కోత కోయకుండా ఉండేటట్లు చూసుకొని ఇప్పటికే పంట చేతికి అందిన వారు ఇళ్ల దగ్గరని గోదాముల్లోగాని భద్రపరచుకోవాలని సూచించారు. ఈ కఆర్యక్రమంలో మండల అధఙకారులతో పంచాయితీ కార్యదర్శిలు, విఆర్ఓలు, ఏఎన్ఎంలు, వెటర్నరీ సిబ్బంది, వ్యవసాయశాఖసిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌డిఎ నాయకుల ఆధ్వర్యంలో మోటివేషన్ కార్యక్రమం

నంబులపూలకుంట, అక్టోబర్ 13 ప్రభాతవార్త



మోటివేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లా, ఎన్‌పి కుంట మండలం, గౌకనపల్లి గ్రామంలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మోటివేషన్ కార్యక్రమం ఎన్‌డిఎ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. పిల్లలు బాగా చదువుకొని మన ఊరిపేరు ప్రతిష్టలు రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా చరిత్రలో నిలిచేపటట్టు చేసుకోవాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, అలాగే తల్లిదండ్రులు పిల్లలపట్ల శ్రద్ధ వహించి వారికి మంచి విద్యాబుద్దులు నేర్పించి మన ఊరు, మన రాష్ట్రం, మన దేశం యొక్క అభివృద్ధి, ప్రగతిలో భాగస్వాములు అయ్యేట్టు తీర్చి దిద్దాలని కోరుతూ పిల్లలకు పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్లు, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమీవుల్లా, టిడిపి నాయకులు పెద్దలు జల్లా రామగంగిరెడ్డి,మహేశ్వర్‌రెడ్డి, కువైట్, స్కూల్ కమిటీ చైర్మన్ మహబూబ్‌బాషా, మీసేవ మహబూబ్‌బాషా, ఎం.షమీవుల్లా, గౌస్ లాజం, మహబూబ్‌బాషా, హుస్సేన్ పీరా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి చేరిన దుర్గమ్మ

### - అంగరంగవైభవంగా అర్బన్ బ్యాంకు శరన్నవరాత్రుల శోభాయాత్ర

### - ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నవదుర్గల వేషదారణ

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త



దుర్గమ్మను ఊరేగిస్తున్న దృశ్యం

నగరంలోని సుభాష్‌రోడ్డులో వున్న శ్రీకృష్ణదేవరాయ ప్రాంగణంలో దేవి శరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా కొలువైన అమ్మవారు ఆదివారం అంగరంగవైభవంగా ఊరేగింపుతో అనంతపురం నగరవీధుల్లో శోభాయాత్ర కొనసాగింది. శోభాయాత్రను బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్‌బ్యాంకు పాలకవర్గం, ఉద్యోగులు కలిసి ఈ శరన్నవరాత్రులు నిర్వహించడం చాలా గొప్పవిషయమన్నారు. అమ్మవారి ఆశీస్సులు అనంత అర్బన్ ప్రజలకు మెండుగా వుండాలని ప్రజల ఆర్థికాభివృద్ధిలో ఈ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు తనవంతు పాత్ర పోషించిందన్నారు. శరన్నవరాత్రుల రోజుల్లో సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శోభాయాత్రను అనంత ప్రజల సహకారంతో విజయవంతం చేయగలిగామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్‌బ్యాంకు వైస్‌చైర్మన్ జి.వెంకటాద్రి, గోల్డ్‌బాష, డైరెక్టర్లు మాగిశెట్టి చంద్రశేఖర్, జె.రామాంజినేయులు, బావిగడ్డ రమణయ్య, చింతా భాస్కర్, విజి మణి, రోళ్ల భాస్కర్, బ్యాంకు సిబ్బంది, నగర ప్రజలు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలసిన రాష్ట్ర బీసి సెల్ కార్యదర్శి

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 13, ప్రభాతవార్త



నారా లోకేష్‌తో రాష్ట్ర బీసి సెల్ కార్యదర్శి

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌తో రాష్ట్ర బీసి సెల్ కార్యదర్శి జెరిపిటి అంజినప్ప మర్యాద పూర్వ కంగా కలిశారు. శుక్రవారం అమరావతిలోని సచివాలయం లో మంత్రి నారా లోకేష్‌తో ఎన్నికల ముందు పార్టీ అభి వృద్ధికి నిరంతరం కష్టపడినట్లు తెలియచేశానన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే సింధూరరెడ్డిలు కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని, ఉన్నత విద్యావంతురాలు అయిన ఎమ్మెల్యే సింధూరరెడ్డికి కేబినెట్ విస్తరణలో మంత్రి పదివి కేటాయించాలని కోరినట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## నేటి నుండి పల్లె పండుగ వారోత్సవాలు

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 13, ప్రభాతవార్త

నేటి(సోమవారం) నుండి 19వ తేదీ వరకూ మండలంలోని 14 పంచాయితీలలో 'పల్లె పండుగ - పంచాయితీ వారోత్సవాలు' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన అభివృద్ధి పనులకు భూమిపూజలు, ప్రారంభోత్సవాలు చేస్తారన్నారు. 18వ తేదీన ఓడీచెరువు, సున్నంపల్లి పంచాయితీలలో నిర్వహించే పల్లె పండుగ - పంచాయితీ వారోత్సవాల్లో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, హిందూపురం ఎంపీ బీకే పార్థసారధిలు పాల్గొంటారన్నారు. కనుక ఈ కార్యక్రమానికి పంచాయితీ రాజ్ శాఖ, ఎమ్ఎన్ఆర్ ఈజిఎస్ ఉద్యోగులు, సిబ్బంది తప్పక హాజరు కావాలని తెలిపారు.

